

# సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'

- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'
- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి
- కమ్యూనిస్టులు బల పడితేనే పేదవర్గాలకు న్యాయం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో రెపరె పలాడిన 'అరుణ పతాక'
- సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు
- అరుణమయమైన కొత్తగూడెం పురవీధుల
- 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా

**కొత్తగూడెం , మే 1, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం,

మిగతా 2 లో...

# పాల్వంచ ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 1, ప్రజాజ్యోతి:** పాల్వంచ ఆశ్రమ బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా పాఠశాలల్లోని ప్రతి తరగతి గదిని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, చేయవలసిన మరమత్తులు గురించి పూర్తి వివరాలను ప్రధాన ఉపాధ్యాయులు బద్రుని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



పాఠశాల పున ప్రారంభం నాటికి పాఠశాలల్లో అన్ని సమస్యలు , మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనానికి రంగులు వేయడం కొరకు ఎంత ఖర్చవుతుంది ఏ రంగులు వేయాలి తదితర విషయాలపై

మిగతా 2 లో...


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 2 | మే | 2025 ◆ పేజీలు : 5




## రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన

# వేగవంతం చేయాలి

- ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫామ్ పాండ్ ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి
- ప్రతినెల మొదటి, మూడవ శుక్రవారం డ్రైడే నిర్వహించాలి
- నెలాఖరుకల్లా ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి..
- ప్రతి మండలానికి ఒక ఇటుక తయారీ యూనిట్...
- పెండింగ్ రేషన్ కార్డులు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి...
- త్రాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలి...
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 1, ప్రజాజ్యోతి :** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యాప్తంగా పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలు, మే కార్యాచరణ పై జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా అధికారులు,తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపిఎంలు, పంచాయతీ సెక్రటరీ లు , సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 2 లో...

రహదారి విస్తరణ పనులలో భాగంగా చేపట్టిన సెంటర్ డివైడర్ పనుల వలన ప్రజలు నిత్యనరకం అనుభవిస్తున్నారు. డివైడర్ నిర్మాణం కోసం రహదారి అవసరమైన వరకు తవ్వి డివైడర్ నిర్మించారు. కానీ నిర్మించిన తర్వాత అటువైపు ఇటువైపు పెద్ద, పెద్ద గుంటలుగా వదిలేశారు... ఎంతోమంది ప్రమాదాల భారిన పడుతున్న, కాంట్రాక్టర్ కనీస నిర్వహణ చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా ఉండటంపై ప్రజలు మండి పడుతున్నారు. అధికారులు సైతం ఎందుకూ ఉదాహసీనంగా వ్యవహరిస్తున్నారో వారికే తెలియాలి.



## ప్రయాణం...

# ప్రాణ సంకటమే..!

- నిర్లక్ష్యమా ..నిర్వహణ లోపమా...?
- నిత్యం నరకం చూస్తున్న నియోజకవర్గ ప్రజలు

2 లో..

# నల్ల చట్టాలు రద్దు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదు

- కార్మికుల ఐక్యతను చాటిన మేడే
- సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు




**భద్రాచలం టౌన్, మే 1, ప్రజాజ్యోతి :** కార్మిక చట్టాలను కాలరాస్తూ హక్కులను తుంగలో తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు కార్మిక పక్షాన పోరాటాలను ఆపేది లేదని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బి నర్సారెడ్డిలు స్పష్టం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మే డే 139 వ వేడుకలను పట్టణవ్యాప్తంగా కార్మికుల అడ్డాల వద్ద అట్టహాసంగా ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని విజయవాడ చెన్నుపాటి లారీ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం ముందు చెన్నుపాటి హమాలీల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. అనంతరం ఇండస్ట్రియల్ ఏరియాలో మోటర్ మెకానిక్ ఫౌండ్రి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పండ్ల వర్తక సంఘం ఫుట్పాత్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ ఆఫీసర్ వద్ద అంగరంగ వైభవంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. షాప్ ఎంప్లాయిస్ యూనియన్ల ఆధ్వర్యంలో ఆయా కార్మిక అడ్డా ల వద్ద మేడే జెండాలను ఆవిష్కరించారు. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు కార్మికుల జెండాను ఎగరవేశారు శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికులకు మిఠాయిలను పంచిపెట్టారు. టీఎస్ ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు ఆస్పత్రి ఆవరణలో మే డే వేడుకలు నిర్వహించగా సిఐటియు నాయకత్వం హాజరై హక్కుల కోసం ప్రసంగించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించి హక్కుల కోసం ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ పునారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడలిలా వద్ద మేడే జెండాలను ఆవిష్కరించగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణవ్యాప్తంగా అన్ని కార్మిక వాడలలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 139 వ మేడే ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కొనగాని బ్రహ్మాచారి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డిలు మాట్లాడుతూ చికాగో నగరంలో హక్కుల కోసం ఉద్యమించి తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల రక్తంతో తడిసిన ఎర్రజెండా కార్మికులకు అండ అని స్పష్టం చేశారు. కార్మికులు హక్కుల కోసం పోరాడేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలని కోరారు. సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కార్మికుల చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కోడ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని కార్మిక హక్కులను కాల రాసే నల్ల చట్టాలు రద్దు చేసే అంతవరకు కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక కార్మికుల మిస్మరిస్తుందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే కార్మికుల ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. భద్రాచలం పట్టణవ్యాప్తంగా నిర్వహించిన ఈ మేడే వేడుకలలో సిఐటియు నాయకులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, అప్పారి రాము,ఎస్ అజయ్ కుమార్, సతీష్ బాబు, కార్పెంటర్స్ యూనియన్ నాయకులు అప్పారి రాము, మధుసూదనా చారి, చాట్ల శ్రీనివాసరావు, చెన్నుపాటి యూనియన్ నాయకులు శ్రీను, ఫ్రూట్స్ వర్కర్స్ నాయకులు వేల్పూరి రాము, బాలాజీ,టూరిజం నాయకులు అంబుజీ రత్నం గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రవి, రాయల రాములు, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంతోష్, ప్రభుత్వ ఏరియాస్పత్రి శానిటేషన్ నాయకులు కృష్ణ, గీత పెయింటర్స్ యూనియన్ నాయకులు జాకీర్, వేణు భవన నిర్మాణ సంఘం నాయకులు గజ్జల సూర్యరాజు, గుమ్మడి నాగరాజు తోపాటు వివిధ స్కీమ్ వర్కర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో శ్రామిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**భద్రాచలం టౌన్, మే 1, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం లోని కునవరం రోడ్డులో సాయిబాబా గుడి పాలకవర్గ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్,డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య హాజరయ్యారు. అనంతరం సాయిబాబా గుడి పాలకవర్గ అధ్యక్షులుగా కొమ్మనపల్లి ఆదినారాయణ, కార్యవర్గ సభ్యులుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆలయ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అలానే మరి కొన్ని సేవా కార్యక్రమాలు పెంచి ట్రస్ట్ కి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు సివిల్స్ లో ఉచిత శిక్షణ

- మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 1, ప్రజాజ్యోతి :** 2026 లో యూపీఎస్సి నిర్వహించే సివిల్స్ కు సిద్ధమవుతున్న మైనార్టీ అభ్యర్థులకు,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ నియంత్రణ పరిధిలో పనిచేస్తున్న తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రిలిమ్స్, మెయిన్స్ కు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటలైజ్డ్ తరగతి గదులు, ఢిల్లీ ,భారత దేశంలోని ఇతర ప్రాంతాల నుండి ప్రముఖ ఫాకల్టీ, లైబ్రరీ, ఇంటర్నెట్, వై-ఫై సౌకర్యంతో హైదరాబాద్ లో శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను https://cet.cgg.gov.in/tmreis అనే వెబ్సైట్ నందు మే 24, 2025 లోపు నమోదు చేసుకోవాలన్నారు.తల్లి దండ్రులు/సంరక్షకుల సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు కలిగి ఉండాలని, అర్హులైన వారికి జూన్ 5 న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రాల్లో గల మైనారిటీ గురుకుల స్కూల్ లలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుందని, స్క్రినింగ్ పరీక్షలో మెరిట్ సాధించిన వారికి మాత్రమే ఈ ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిఖ్, జైన్, బుద్దిస్ట్, పార్శి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 అనే నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## కేటీపీస్ టీ ఆర్ వీ కె ఎస్ రీజనల్ కమిటీల ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**పాల్వంచ (రూరల్ ), మే 01,ప్రజాజ్యోతి :** 139వ ప్రపంచ కార్మిక మే డే దినోత్సవ సందర్భంగా గురువారం టీ ఆర్ వీ కె స్ కేటీపీస్ ప్రాంతీయ కార్యాలయం వద్ద మే డే వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెనకో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ పాల్గొని ముందుగా చికాగో అమరవీరులకు & విద్యుత్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించిన తరువాత రమేష్ పతాక అవిష్కారణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నదని, నాలుగు నల్ల చట్టాలను కార్మికులకు వ్యతిరేకముగా తీసుకు వస్తున్నదని వీటిని వ్యతిరేకించడం కోసం అన్ని విద్యుత్ కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. ఆర్టిజన్స్ అపోహలకు పోకుండా టీ ఆర్ వీ కె స్ సంఘం తో ప్రయాణించాలని,ఇ పి ఫ్ టూ గ్రుఫ్ ఇతర ముఖ్య సమస్యల పరిష్కారం కొరకు టీ ఆర్ వీ కె స్ కృషి చేస్తుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జన్కో నాయకులు,కేటీపీస్ రెండు రీజియన్స్ నాయకులు,బ్రాంచ్ నాయకులు,వై టీ పి స్ రీజియన్ నాయకులు,భారీ సంఖ్యలో కార్మిక సోదరులు,ఆర్టిజన్స్ పాల్గొన్నారు.



## ఘనంగా 139వ మేడే వేడుకలు




**ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:** ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, గనులు, వివిధ విభాగాలలో నేతలు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక యూనియన్ కార్యాలయం, గనులు, పలు విభాగాలలో నేతలు జెండాలను ఆవిష్కరించారు. టిబిజికెయస్ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు.

## ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**పాల్వంచ(రూరల్), మే 01, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్ల పాల్వంచ మండలంలోని, పాండురంగాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల హవా కొనసాగింది. బానోత్ అంజలి S/o బానోత్ జబులాల్, మర్క్స్ 537/600 తో విద్యార్థుని ప్రభుత్వ పాఠశాల ప్రథమ స్థానం రావడం గర్వకారణం, తండ్రి వ్యవసాయ కూలీ, ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ కనిపించిన విద్యార్థిని,అత్యధిక మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల పేరు ప్రతిష్టను నిలబెట్టినందుకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాల అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు



**ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:** ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కార్యాలయం వద్ద జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత హరిప్రియకే దక్కుతుందన్నారు. ఇల్లందు నియోజకవర్గ సమస్యల పట్ల అసెంబ్లీలో మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యేగా ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేసి చూపించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో హరిప్రియ మరిన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, శీలం రమేష్, ఎర్రబెల్లి కృష్ణయ్య, అజ్మీరా భావు సింగ్ నాయక్, లాల్ సింగ్, అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, రాచపల్లి శీను, కాసాని హరిప్రసాద్ యాదవ్, నారపాక వసంతరావు, సామల రవితేజ, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, పాబోలు మణి కిరణ్, సుందరగిరి శ్రీను, సన రాజేష్, సర్దార్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, ఇమ్రాన్, ఉపేందర్ రావు, తుంగపల్లి మహేష్, దుంపటి కృష్ణయ్య, ఘాజి, రాజశేఖర్, మహమూద్, తోట లలిత శారద, చీమల సుజాత, నారాయణమ్మ, పింకీ లోద్, మౌనిక, బొప్పి భాగ్యలక్ష్మి , సల్మా, శ్రీదేవి, రైహన, విజయ్, శ్రావణ్, సన్నీ, పవన్, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు

- ఐక్యతకు నిదర్శనం మేడే - కార్మికులారా ఏకం కండి
- చికాకు నగరా అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగండి.!



**టేకులపల్లి,మే 01, ప్రజాజ్యోతి:** కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంది.మే డేను అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా అంటారు. బుధవారం మే డే జెండాను టేకులపల్లి మండల హెడ్ కోటర్ లో కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద టి యుసిఐ జెండాను టియుసిఐ జిల్లా కమిటీ నాయకులు జరుపుల సుందర్ జెండాను ఆవిష్కరించారు.అలానే చుక్కాలబోడు క్రాస్ రోడ్ వద్ద లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద టీయూసీఐ జెండాను మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గుగులోతు మదర్ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా టి యు సిఐ జిల్లా నాయకులు జరుపుల సుందర్ మాట్లాడుతూ కార్మికులు అందరూ ఐక్యతతో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కర్షకులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాలను తిప్పి కొట్టాలని వారు అన్నారు. చికాకో నగరంలో జూట్ మిల్లు యాజమానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగాలని వారన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు సంఘటిత, అసంఘటిత కార్మికులు సన్న ద్ధం అవుతున్నారు. వివిధ రంగాలకు చెందిన కార్మికు లతో వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా భారీ ర్యాలీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సింగరేణి గనులు, గ్రామ పంచాయతి కాంట్రాక్ట్ కార్మిక సంఘం, హమలి సంఘం, ఇఫ్టూ, ఐఎన్ టీయూసీ,సీపీఐ, ఆధ్వ ర్యంలో ఆయా సంఘాలకు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో. టి యు సి ఐ బ్రాంచ్ కమిటీ నాయకులు. ప్రసాద్.బి. ఉక్ల, సిపిఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పంతులు, లింగ,సుడిగాలి వెంకన్న,టి నరేష్,కుమార్, పాల్గొన్నారు.

# పర్యాటకులపై దాడి చేయడం సరికాదు

**ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:** జమ్మూకాశ్మీర్ లోని పహెల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం సరికాదని జాతీయ మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కాలే పుల్లయ్య అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి దాడులకు పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, శాంతి వాతావరణం నెలకొల్పేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. మతాలను టార్గెట్ గా చేసుకొని దాడులను కొనసాగించడం మంచిది కాదని, మత సామరస్యానికి ప్రతికగా భారతదేశం ఉంటుందని పేర్కొన్నారు. మరల ఇలాంటి ఉగ్రదాడులు దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురావాలని తెలిపారు. ఏ మతానికి సంబంధం లేని వారే టెర్రరిస్టులు, సంఘవిద్రోశక్తులు, దేశద్రోహులని, అలాంటి వారిని అన్ని కులాలు, మతాల వారు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షుdu వేమూరి సాల్మన్ రాజ్, ఉపాధ్యక్షులు మలిపెద్ది కమల్, కార్యదర్శి అబ్బూరి సునీల్, సిహెచ్ రామకృష్ణ, మంద శ్యామ్, వి. నవీన్, వేమూరి రాజు, గుర్రం. బిక్షపతి, సంద. ప్రవీణ్, పీజే. సుందరం, కమటం చంద్రకళ పాల్గొన్నారు.

# పాల్వంచ సీపీఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 139 వ మే డే వేడుకలు

- మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందాం
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 1, ప్రజాజ్యోతి :** కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. 139వ మే డే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 60 సెంటర్లలో, ఏఐటియుసి అనుబంధ ప్రజా సంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరాన ఉవ్వెత్తున సాగైన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసారని అన్నారు. ఆనాటి పోరాటమే ఎనిమిది గంటల పని విధానంని, కార్మిక చట్టాలని, చికాగో అమరుల స్ఫూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్, అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా మాట్లాడుతూ చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడి దారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ము కాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు,జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, సీపీఐ, ఏఐటియుసి నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, శనగరపు శ్రీనివాస్, మన్నెం వెంకన్న, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, జకరయ్య బిక్కులాల్ కొంగర అప్పారావు వల్లపు యాకయ్య, నిమ్మల రాంబాబు, కుర్రు రమేష్, ఇరుకులపాటి సుధాకర్, కొత్త సురేష్, పెద్ద వెంకటరామయ్య, రంజిత్, చెంచలపురి శీను, వెంకన్న, శివరామకృష్ణ, దుర్గా, నాగలక్ష్మి , రవి, కిరణ్, సత్యనారాయణ, కృష్ణవేణి, ఎండి పాషా, నారుపోగు రామయ్య, జరుపుల మోహన్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హరిప్రియ జన్మదిన వేడుకలు



**ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:** ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలను గురువారం మండలంలోని చల్లసముద్రం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర భావు సింగ్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండారి శ్రీను, మాజీ ఎంపీటీసీ పూనెం లింగమ్మ, రేపల్లెవాడ మాజీ సర్పంచ్ అలెం కృష్ణ, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ హరి ప్రసాద్ యాదవ్, నాయకులు హరికృష్ణ, గిన్నారపు రాజేష్, భూక్యా సురేష్ నాయక్, ఆయిల్ నారాయణ, బానోత్ రమేష్, సూత్రపు సమ్మయ్య, భూక్యా హుస్సేన్, భద్రం, బానోత్ కుమార్, అరేం స్వామి, జ్యోతి బాబు, రమేష్, రామకృష్ణ, ఇమ్రాన్, రచ్చ నాగేశ్వరావు, యాకయ్య, మంగీలాల్, బానోత్ అశోక్, భూక్యా సేవ్యా తదితరులు పాల్గొన్నారు.

# 10 ఫలితాలలో సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ

- సివిల్స్ లో రాణించడమే తన లక్ష్యం : విద్యార్థి శరన్ కుమార్




**కొత్తగూడెం కలెక్టరేట్, మే01, ప్రజాజ్యోతి :** మే 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి ఫలితాలలో పాల్వంచ లోని సిద్ధార్థ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బేతం శరన్ కుమార్ 551 మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారు. శరన్ కుమార్ తండ్రి తాపీ మేస్త్రి గా పనిచేస్తూ తన కుమారుడిని పదవ తరగతి చదివించాడు. మంచి ఫలితాలు సాధించిన శరన్ కుమారుని గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాఠశాలను సందర్శించి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థి మాట్లాడుతూ తాను సివిల్స్ లో రాణించడమే లక్ష్యంగా చదువుతున్నానని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండి లక్ష్మణ్ మాట్లాడుతూ తన హైస్కూల్లో ఎంతోమంది విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి మెడికల్ సీట్లు, ఐఐటీలో సీట్లు సా దించుకున్నారని అన్నారు మంచి మార్కులు సాధించిన శరన్ కుమార్ క్రమశిక్షణతో కూడిన విద్యార్థిగా అభివర్ణించారు.

# రాష్ట్ర ప్రభుత్వ మేడే వేడుకల్లో పాల్గొన్న యారం పిచ్చిరెడ్డి

**బూర్గంపహాడ్,మే01(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో మినిమం వెజ్ బోర్డ్ మెంబర్,ఐటిసి ఐఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి భద్రాచలం సీతా రామచంద్ర స్వామి ప్రతిమను అందజేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# 'పది'లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం




**బూర్గంపహాడ్, మే0 1 ( ప్రజా జ్యోతి):**పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు కింథాడ వల్లి శ్రీ అలివేణి 559 మార్కులు,ఆరె పోగు అక్షయ 515 మార్కులతో మండలంలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలల కన్నా అత్యధిక మార్కులు సాధించారు. వీరిద్దరిని గురువారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్ దూద,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం సత్య నారాయణ,ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఆర్ ఉమామహేశ్వర్ రాజు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు బి లక్ష్మణ్ తదితరులు వీరిద్దరికి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. చదువులో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చినందుకు అభినందనలు తెలియజేస్తూ స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు దూద మాట్లాడుతూ.. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలుగు మీడియంలో 62.5శాతం,ఆంగ్ల మీడియంలో 80.56 శాతం ఉత్తీర్ణత సాధించారని , ముఖ్యంగా 25 మంది అమ్మాయిలకు గాను 24 మంది పాస్ అవ్వడమే కాక మంచి మార్కులు సాధించారని తెలియజేశారు. ఈ ఫలితాల సాధనకు పట్టుదలతో కృషి చేసిన సబ్జెక్టు టీచర్లు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పీఎం శ్రీ పథకం కింద ఈ పాఠశాలకు అనేక సౌకర్యాలు కల్పించబడుతున్నందున ఈ పాఠశాలలో పూర్తిస్థాయి సిబ్బంది అందుబాటులో ఉన్నందున ఎక్కువ మంది తమ పిల్లల్ని ఈ పాఠశాలలో చేర్పించి మంచి చదువుని అందుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఇంటి పన్నులో 5 శాతం మినహాయింపు



**ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:** ఆస్థి పన్నుల చెల్లింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎర్లీ బర్డ్ స్కీమ్ ద్వారా 2025-26 ఆర్థిక సంవ్సరానికి గాను ఇంటి పన్నులో 5 శాతం మినహాయింపు ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం ఏప్రిల్ 30 వరకు ఉండగా మే 7 వరకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. సెలవు దినాలలోనూ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి ఇల్లందు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం,కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనక దుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి. ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది.ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం,నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి.అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### అన్నదానమునకు విరాళములు

కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి )లో అన్నదానం నిమిత్తం హయ్యలగిరి వెంకటప్రసాద్,చర్లకు చెందిన అమ్మవారి భక్తులు రూ. 10,116/- లను విరాళముగా అందచేసినారు.పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేసినారు.

## శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీ జయంతి



భద్రాచలంలోని పెన్షనర్ భవన్ వేదికగా శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో మహాకవి శ్రీ శ్రీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యుదయ కవిత్వానికి వారధి అయిన శ్రీ శ్రీ ని స్మరిస్తూ నివాళి అర్పించి, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనాన్ని ఏర్పాటు చేసారు. దాదాపూ ముప్పై మంది కవులు, గాయకులు కవితలతో, శ్రీ శ్రీ వ్రాసిన పాటలతో అలరించారు.అనంతరం ప్రముఖులు శ్రీ శ్రీ మహాప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ శ్రీ శ్రీ ని స్ఫూర్తిగా తీసుకుని వర్ధమాన కవులు ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కేశబోయిన ప్రసాద్ జాతీయంగా జావెలిన్ త్రోలో బంగారు పతకాన్ని సాధించి భద్రాచలానికి ఖ్యాతిని తెచ్చినందుకు అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబెర్ ఎర్రం శెట్టి పూర్ణిమ,కన్వీనర్ పద్మావతి, ప్రధాన కార్యదర్శి కనకదుర్గ, కవులు, కళాకారులు, పాల్గొని సభను జయప్రదం చేసారు.

## శ్రమ శక్తి అవార్డు అందుకున్న గోనె రామారావు



**బూర్గంపహాడ్,మే01(ప్రజాజ్యోతి):** మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డులను ప్రధానం చేసింది. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమ ఐఎన్ టియుసి అధ్యక్షుడు గోనె రామారావుకి రాష్ట్ర కార్మిక శాఖలేబర్ డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్,డైరెక్టర్, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ డానా కిషోర్ చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో తాను ముందు ఉంటానని, తన సేవలను కార్మికులే అంకితం చేస్తానని వివరించారు.నన్ను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక ప్రసాద్,సలహా మండలి సభ్యులు ఐఎన్ టీయుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, సీనియర్ కార్మిక నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి,గొనె దారుగా కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ గురుకులం ఆర్ సి ఓ అరుణ కుమారి



**భద్రాచలం టౌన్, మే 1 (ప్రజాజ్యోతి):** ఖమ్మం రీజియన్ గురుకులాల సమన్వయ అధికారినిగా శ్రీమతి అరుణ కుమారి శుక్రవారం ఐటీడీఏ గురుకులం ఆర్ సి ఓ గా బాధ్యతలు స్వీకరిస్తున్నారని గురుకులం పరిపాలన అధికారి నరేందర్ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో గురుకులం ఆర్ సి ఓ గా పనిచేసిన నాగార్జున రావు మేడ్చల్ రంగారెడ్డికి బదిలీ అయ్యారని, 2024 జులై 22వ తేదీన గురుకులం ఆర్సిఓగా బాధ్యతలు చేపట్టి ఇప్పటివరకు ఆర్ సి ఓ గా పనిచేసిన నాగార్జున రావు గురుకులం సెక్రెటరీ సీతా లక్ష్మి ఉత్తర్వుల మేరకు మేడ్చల్ రంగారెడ్డికి బదిలీ అవ్వగా ఆయన స్థానంలో దమ్మపేట మండలం అంకంపాలెం గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న అరుణ కుమారిని ఐటీడీఏ గురుకులం ఆర్సిఓగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె శుక్రవారం నాడు విధులలో జాయిన్ అవుతున్నారని ఆయన అన్నారు.

## మహిళలకు భద్రత కల్పించాలి




**ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:** మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. మే డే ను పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ మేడే చారిత్రాత్మక దినోత్సవం అన్నారు. పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు, సమాన పనులు, సమాన వేతనం ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు పనిచేసే చోట వారిపై లైంగిక చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పని ప్రదేశాలలో యాజమాన్యాలు మహిళలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, తపాల, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**టేకులపల్లి,మే01,ప్రజాజ్యోతి :** భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నందునా రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో జనాభా లెక్కలతో పాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించిన దానిని స్వాగతిస్తూ రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపులో భాగంగా మోర్చా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు టేకులపల్లి మండలం అధ్యక్షుడు గురువారం తేజవత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిక్క వెంకటేశ్వర్లు, ప్రాబారి బోడ పుణ్య,మండల ఉపాధ్యక్షురాలు బానోత్ గంగా, మండల యువ మోర్చా అధ్యక్షుడు వినోద్ కుమార్,ఉపాధ్యక్షుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.